# పాపం సుబ్బారావు ముక్కు

* రచన . శ్రీ కె. సూరిబాబు *

సుబ్బారావుకు తాయారంటే పంచ ప్రాణాలు. సుబ్బారావుకు, తాయారుకు పెళ్ళయి అర్థెల్లయ్యింది. సుబ్బారావు కాస్త కూస్త అందంగానే వుంటాడు. తాయారుకు కూడా అందంలో సుబ్బారావు కేమాత్రం తీసిపోదు. తాయారు కంటికి సుబ్బారావు అతిలోక మన్మధుడిలా కనిపిస్తాడు. దానికి కారణం సుబ్బారావు ముక్కు. సుబ్బారావు ముక్కు తాయారుకు చాలా అందంగా కన్పించింది. పెళ్ళి పీటల మీద కూర్చున్నపుడు కూడా తాయారు, సుబ్బారావు ముక్కును ఓరగంట చూస్తూ తృప్తి పడ్డది. ఒక విధంగా చెప్పాలంటే సుబ్బారావు ముక్కు తీరువల్లే తాయారు సుబ్బారావుని పెళ్ళాడ్డానికి అంగీకరించింది. తాయారు కెప్పుడూ సుబ్బారావు ముక్కు మీదే మనస్సంతా వుంటుంది. వీలున్నపుడల్లా సుబ్బారావు ముక్కును తెగ పొగుడుతూ వుంటుంది తాయారు. అప్పుడపుడు పొగడ్త మితి మించినపుడు సుబ్బారావు ముక్కును వాయగొడ్తుంది కూడా.... దాంతో సుబ్బారావు లబో దిబో మనడం అనవాయితీ అయి పోయింది వాళ్ళ దాంపత్యంలో.

అబ్బ!.... మీ ముక్కు ఎంత అందంగా వుంటుందండీ!.... మీ ముక్కు తీరూ, అది మీ ముఖానికి అమర్చబడిన విధానమూ చాలా బావుంటుందండి!... నిజంగా యింత చక్కటి ముక్కు మీకు భగవంతుడు ప్రసాదించినందుకు మీరు చాలా అదృష్టవంతులండి!... అంటూ పదే పదే అనడం తాయారుకు అలవాటయి పోయింది... ప్రతి రోజు సుబ్బారావు ముక్కుపై ఓ సుప్రభాతం పాడందే వదలి పెట్టదు తాయారు. "నా ముక్కు వాచి పోతుంది బాబోయ్"... అంటూ సుబ్బారావు ఎంత గోల పెట్టినా. తాయారు మాత్రం సుబ్బారావు ముక్కుపై విరుచుకు పడ్డం మానలేదు.

* * *

ఆ రోజు ఆదివారం... సుబ్బారావుకు ఆఫీసు లేదు... యింకా పడుకొని నిద్ర లేవలేదు.

చటుక్కున మెలకువ వచ్చింది సుబ్బారావుకు... తాయారు తన ముక్కు పట్టుకొని అటు ఇటు ఊపుతూ.... ఏమండీ.... తెల్లారి చాలా సేపయ్యింది!... ఇంకా లేవరా?... అంటూ ముక్కును వదలకుండా గట్టిగా నొక్కుతూ అంది.

అబ్బా!.... ముందు నా ముక్కు వదలవే!... నీకు పుణ్యం ఉంటుంది. లేస్తానులే! అన్నాడు సుబ్బారావు తాయారు వదిలిన తరువాత తన ముక్కు తడుముకుంటూ.

చిలిపిగా నవ్వుతూ నిలబడింది తాయారు. సుబ్బారావు ముక్కు తడుముకుంటూనే వున్నాడు తాయారు కేసి కోపంగా చూస్తూ.

అబ్బా! మీ ముక్కుకేం అవ్వలేదు లెండి. అంటూ సుబ్బారావు రెండు భుజాలు పట్టుకొని తన పళ్ళతో సుబ్బారావు ముక్కును చిన్నగా కరచి వదిలి పెట్టింది తాయారు. లబో దిబో మంటూ బాత్ రూమ్ వైపు నడిచి పోయాడు సుబ్బారావు.

• • •

కాఫీ అందిస్తు సుబ్బారావు ముక్కువైపు తీక్షణంగా చూసింది తాయారు. సుబ్బారావు గాభరా పడ్డాడు. కాఫీ కప్పు దూరంనించే అందుకున్నాడు. తాయారుకు నవ్వు ముందుకొచ్చింది.

మరీ అంత కంగారు పడిపోతారెందుకండీ! నేనేం రాక్షసిలా ప్రవర్తిస్తున్నానా? అంది తాయారు.

నీ దయవల్ల నా ముక్కు ఆస్పత్రి పాలయ్యేటట్లుగా వుంది. ఇప్పటికే ముక్కు ఎలా వాచి పోయిందో చూడు. నువ్వు మాటి మాటికి నా ముక్కు పట్టుకోవడం. సాగదీయడం చేస్తుంటే, తొందరలోనే నేను, మరో ముక్కు ఏర్పాటు చేసుకోవడం మంచిదేమో? అన్నాడు సుబ్బారావు.

అయ్యో! అంతపని నేనెందుకు చేస్తానండి? మీ ముక్కంటే అసలే నాకు అమితమైన ప్రేమ కదండీ!

మీ ముక్కుకు అపద రానిస్తానా? మీ ముక్కును నేనెంత సుకుమారంగా చూసుకుంటున్నానో మీకేం తెలుసు? అంది తాయారు.

నువ్వు నా ముక్కును సుకుమారంగా చూస్తున్నావా? చాలు తల్లీ! చాలు ఇప్పటికే నా ముక్కు సైజు మారిపోయి బెలూన్‌లా ఎలా ఉబ్బిపోయిందో చూడు ఇంకా నువ్వు దీనిపై దాడి చేశావంటే నా ముక్కు స్థాన భ్రంశం చెంద వలసిందే! హేళనగా అన్నాడు సుబ్బారావు.

అంత అపద మీ ముక్కుకేం రానివ్వను లెండిబాబూ! మీ ముక్కు అంటే నాకు స్పెషల్ ఎట్రాక్షన్. ఎందుకో నాకు దానిపై అమితమైన ఆదరాభిమానాలు కల్గాయి. అంత మాత్రం చేత నావల్ల మీరేం భయపడక్కరలేదు నవ్వుతూ అంటూ సుబ్బారావు ముక్కుపై ఓ చిన్న సైజు ముద్దును వితరణ చేసింది. ఈ రోజంతా తన ముక్కుపై తాయారు యుద్ధం చేస్తూ వుంటుందని సుబ్బారావు మనస్సులో అనుకున్నాడు.

ఆదివారం కావటం మూలాన ఆవేళంతా సుబ్బారావింట్లోనే గడపవలసి వచ్చింది. ఇంట్లో తాయారు తనకు కావలసినప్పుడల్లా తన ముక్కుపై జాగ్రత్తలు తీసుకుంటూనే వున్నాడు. ఎక్కడ చప్పుడు చేయకుండా వచ్చి గబుక్కున తన ముక్కు అందుకుంటుందేమోనన్న భయం సుబ్బారావు నరనరాంతరాల్లోను జీర్ణించుకు పోయింది. అందుకే తాయారు కనపడినప్పుడల్లా తన ముక్కు పై చేయి అడ్డం పెట్టుకుంటు ముక్కును కాపాడుకొంటున్నాడు సుబ్బారావు అది చూసి ముసి ముసి నవ్వులు నవ్వుకుంటుంది తాయారు. తాయారు వాలకం చూసిన సుబ్బారావు ఆమె అదను కోసం వేచి ఉందేమో నని అనుమానించాడు. ఆమె ప్రవర్తన కూడా అంచు మించు అలానే తోచింది సుబ్బారావుకు.

• • •

వంట అంతా పూర్తి చేసుకొని గదిలో మంచం పై "కథాంజలి" పుస్తకం పట్టుకొని తాయారు పడుకోవడం

(3)

చూశాడు సుబ్బారావు. మెల్లగా మంచం పై ఒక ప్రక్క కూర్చున్నాడు. తాయారు సుబ్బారావుని చూసి చిన్న నవ్వు ఒకటి విసిరిపారేసింది. గాభరాపడి తన ముక్కునేం చెయ్యొద్దు బాబూ! అన్నట్లుగా తాయారుకేసి చూశాడు సుబ్బారావు. నేనేం చెయ్యను లెండి! అన్నట్లుగా నవ్వుతూ సైగ చేసింది. సుబ్బారావుకు బెరుకు మాత్రం పోలేదు.

అలా బెదిరి పోతారెందుకండి! ఇలా దగ్గరకు రండి! చేతిలో పుస్తకం మంచంపై పడేస్తు అంది తాయారు.

అమ్మో! నువ్వు మళ్ళీ నా ముక్కును పట్టుకున్నావంటే! చస్తాను. నీవు ఆవేశంలో ఏమైనా చేసేస్తే నా ముక్కు గతేం కాను? అంటూ తాయారు మంచంపై వేసిన "కథాంజలి" పత్రికను చేతిలోకి తీసుకొండానికి తాయారు మీదుగా వంగి పుస్తకాన్ని అందుకోబోయేంతలో తాయారు చటుక్కున సుబ్బారావు రెండు భుజాలు పట్టుకొని సుబ్బారావు ముక్కును తననోటితో అందుకొంది.

బాబోయ్! అన్నాడు సుబ్బారావు. కాని తాయారు మాత్రం నోటి పట్టును వదల్లేదు. తాయారు పళ్ళ క్రింద సుబ్బారావు ముక్కు పోక చెక్కలా నలిగిపోతుంది.

వదలవే! నొప్పెపుతుంది. వదులు. గింజుకుంటూ అన్నాడు సుబ్బారావు.

తాయారు మాత్రం ఉడుంపట్టే పట్టింది ఏన్నాళ్ళకో దొరికింది గదా అని. అదే పనిగా ఆవేశంలో రెండు పళ్ళను గట్టిగా నొక్కుతూంది. సుబ్బారావు ముక్కు బాధతో గింజుకు పోతున్నా పట్టుదలతో వదలకుండా ఇంకా... ఇంకా... గట్టిగా పట్టును బిగించింది తాయారు.

సుబ్బారావు యిక వేగలేకపోయాడు. బాధను భరించ లేక పోయాడు. అబ్బా! అంటు మూలుగుతూ ఒక్క కేకతో రెండు చేతులతోను తాయారును గట్టిగా పట్టుకొని తన ముఖాన్ని బలవంతంగా పైకిలాగి. తన బలం అంతా వినియోగించి మంచం పైనుంచి క్రిందికి దుమికాడు.

# ఇదా లోకం : :

రచన: "మెడికో సత్య"

సుబ్బారావుకి కాళ్లు లాగుతున్నాయి. రెండు గంటల నుంచీ అట్లా నిలబడే వున్నాడు. భూషణంగారి వరండాలో కూర్చోటానికి చోటు లేక కాదు. అదంతే! అర్హత లేదనికి. అతను కూడా అందరి లాంటి మనిషే. పైగా బంధువులు కూడా! అందులో లేశ మాత్రమూ సందేహం లేదు. అయినా అవి రెండూ చాలవు- మున్సిపల్ చైర్మన్ భూషణంగారి వరండాలో కూర్చోవాలంటే. వేరే రకాల అర్హతలుండాలి. పెద్ద (!!) వాళ్ళని పిలువబడు తున్న వారు వేటికి విలువనిస్తారో తెలియని వారు కాదను కుంటాను నా పాఠక మహాశయులు.

"మోతీ! మోతీ! తినమ్మా! అమ్మవు కదూ!!" భూషణ గారి చిన్నల్లాయి పెంపుడు కుక్కను బిస్కట్లు తినమని బ్రతిమాలుతున్నాడు. అదేమో తెగ నీల్గుతుంది. ఖరీదైన బిస్కట్లే అవి. అయితే మాత్రం - కడుపు నిండిన బేర మట!! ఆ దృశ్యం చూసిన సుబ్బారావు మనసులో ఒంటి పూట భోజనాలతో యెముకల గూళ్ళల్లే మిగిలిన తన పిల్లలు మెదిలేరు. కళ్ళు నీళ్ళ పర్యంతం అయింది మరి ఆ దృశ్యం చూడజాలని సుబ్బారావు తన దృష్టిని యింటి ముంగిట వున్న పూల తోటవైపు మరల్చాడు.

కొన్ని కొన్ని దృశ్యాల్ని రోజూ చూస్తూనే వుంటాం. ఎప్పుడూ పనికట్టుకుని వాటి గురించి ఆలోచించం. ఒక్కో సారి అలాంటి వాటి గురించి ఆలోచించటం జరుగుతుంది.

---

ఊహించని సంఘటనేమో తాయారు కూడా గాభరా పడింది. తాయారు రెండు పళ్ళ మధ్య సుబ్బారావు ముక్కు తొక్క ఊడిపోయి బిక్క పడ్డది. తాయారు పళ్ళు తడుముకుంది సుబ్బారావు ముక్కు తడుముకున్నాడు. చేతి వ్రేళ్ళకు రక్తపు మరకలు చూసి ఆగ్రహం పట్టలేక పోయాడు. కాని తాయారునేం చెయ్యలేక పోయాడు సుబ్బారావు. పాపం సుబ్బారావు ముక్కు అనుకోని ఏక్సిడెంట్ కు గురి అయ్యేందుకు బాధ పడింది. తాయారు ది గ్రేట్ వైఫాప్ మిస్టర్ సుబ్రావ్.

ఆ క్షణంలో మనసు ప్రయాణం గమ్య రహితమైనది. ఆలోచనా వాహినికొక కట్ట వుండదు. తిరిగి తిరిగి అలిసి వాస్తవానికి చేరినప్పుడు మనసులో తీరని వెలితి తేట తెల్లంగా కనపడుతూ మనల్ని వెక్కిరిస్తూంటుంది. ఊహా శక్తి మెండుగా ఉన్నవాడు మరింత ఆలోచించి, యెక్కువ బాధపడవల్సి వుంటుంది.

తోటలో రక రకాల పూల మొక్కలున్నాయి. ఒక్క ప్రక్క పూర్తిగా గులాబీలు. పూర్వం "గులాబీ రంగు" అంటే ఒక్కటే. ఇప్పుడు అన్ని రంగుల్లోనూ గులాబీలు వస్తున్నాయి. కనుక "గులాబీకి ఒక రంగు" అంటూ లేకుండా పోయింది! తోటమాలి నీళ్ళు పోస్తున్నాడు ప్రతి మొక్కకీ. మండు వేసవికాలంలో కూడా నిండుగా పచ్చని ఆకులతో కళ కళ లాడుతున్నాయి మొక్కలు. వాటిని చూసిన వారికి ఆ క్షణంలో ఎంతో సంతోషం, సంతృప్తి కల్గుతాయి. కాని ఆకలితో కడుపు మండుతోన్న సుబ్బారావు ఆ అందచందాల్ని ఆస్వాదించే స్థితిలో లేడు. అతని ఆలోచన మరో రకంగా వుంది.

పూరి గుడిసెల్లో మానవ జన్మకంటే, 'వున్న' వాడింట్లో కుక్కగా పెరగటం అదృష్టం. లేదంటే కనీసం, ఆ పెరట్లో పూల మొక్కగానయినా జీవించాలి. అన్నింటిలోనూ మానవ జన్మ ఉత్కృష్టమయినదని అంటూంటారందరూ. ఉన్నవారికది. లేని వారికి ఆ భువన జీవిత కాలంలో యే ఒక్క రోజూ కలుగదు! అందులో అతని తప్పేమీ లేదు. ప్రతి వ్యక్తీ పరిస్థితుల చేతుల్లో కీలు బొమ్మ! కాలం కలిసి వస్తే కళ్లు కనపడవు - అహంతో. లేకుంటే కాళ్లు కదలవ్! సృష్టిలో అతి విచిత్రమైన వస్తువు మనిషేనంటే అతిశయోక్తి కాదేమో!

"అయ్యగారు తమర్ని రమ్మంటున్నారండి."

ఆలోచనల్ని, పైకు జోల్పి వరండాలో నిలిచి, విశాలమైన రాజదర్బారు లాంటి హాల్లోకి ప్రవేశించాడు సుబ్బారావు.